యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఎడిటర్ : వై.కనకరాజు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

PUBLISHED FROM
VISAKHAPATNAM

₹ : 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

సంపుటి : 11 సంచిక : 3 2016 సెప్టెంబర్ 16-30 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040. A .P, INDIA.
Call : 9346960601, 9866113513
mail@christavanaadu.com, christavanaadu@gmail.com
info@christavanaadu.com & christavanaadu1@yahoo.co.in

సత్యవాక్య పోరాటంలో **11** వ, సంవత్సరం

WhatsApp : 8333012184
www.christavanaadu.com
www.christavanaadu.weebly.com
www.facebook.com / christavanaadu

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి. లో



వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి. లో
ప్రతిరోజు మధ్యాహ్నం1:30 ని॥ లకు

వివరములకు :
ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ : ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
ఫోన్ : 9 666 444 222





దేవుడే సర్వలోకాలకు నాధుడని బైబిలు ఘంటా పథంగా చెబుతుంది. ఆధ్యాత్మికులకు ఈ విషయం ఆక్షేపణీయం గాదు. లోకాలెన్నని ఎవర్నైనా ప్రశ్నిస్తే... ఆ మాత్రం ఈ మాత్రం తెలిసినవారు, విన్నవారు మాత్రమేగాక రకరకాల పుస్తకాలను, గ్రంథాలను చదివిన వారు వాటిని బట్టి లోకాలు అన్ని, ఇన్ని అని రకరకాల అంకెలు చెబుతుంటారు. ఎవరెలా అనుకున్నా... బైబిలును కలిగి చదివి గ్రహించినవారు కచ్చితంగా పరలోకము, భూలోకమును గూర్చి సంపూర్ణంగా చెప్పగలరన్నది మన నమ్మకం. క్రైస్తవులమైన మనం బైబిలును అంతగా విశ్వ సిస్తాం. భూమి ఓ గ్రహం, దాన్ని బైబిలు భూలోక మంటుంది. అలాగే విశ్వంలో లెక్కింపజాలని నక్షత్ర గ్రహ సముదాయా లున్నాయి. ఆ లెక్కన వాటిని ఒక్కోటి ఒక్కో లోకంగాను లెక్కించొచ్చు. సర్వలోకాలకు నాధుడు దేవుడే. 2



విషం ఒక్కసారే చంపుతుంది. అజ్ఞానం మనిషిని జన్మ జన్మకు చంపుతుంది.
- పరిపూర్ణానంద
కాకినాడ




ఏ భార్య అయితే భర్తకు లోబడదో, ఏ భర్త అయితే భార్యను ప్రేమించడో ఆ కొంప కొల్లేరవుతుంది.
- బ్రదర్ సతీష్ కుమార్, హైద్రాబాద్



తెగిపోయేటప్పుడు దారం బలం తెలుస్తుంది. విడిపోయేటప్పుడు బంధం విలువ తెలుస్తుంది
- పవన్ కళ్యాణ్, 'అత్తారింటికి దారేది' చిత్రంలో

## ఇది లజ్జాకరం : గుళ్లపల్లి మోజెస్ చౌదరి



నేడెందరో బోధకులు చదివింది గోరెడు. వారి పేర్ల ముందు, వెనుక తగిలించుకునేవి బిరుదులు డిగ్రీలు మాత్రం బారెడు. నేడట్టి ఆర్భాటాల్ని బోధకులు కన్పరుచుట లజ్జాకరం అని ఈ మధ్యే ఓ టివి ఛానల్లో మాట్లాడుతూ గుళ్లపల్లి మోజెస్ చౌదరి అన్నారు.



## జ్ఞానం పెరిగితే ..! : కందాడై రామానుజాచార్యులు

భక్తి విషయంలో జ్ఞానం పెరుగుతున్న కొలదీ దేవున్ని ఆరాధించే విధానంలో మార్పు వస్తుంది. జ్ఞానం పెరిగిన తర్వాత రామా అనిగాని, నారాయణా అనిగాని, శివా అనిగాని దేవున్ని పేరుతో పిలువం.. పూజించం. 'పరబ్రహ్మ', 'పరమాత్మ', 'పరంధాముడు' అనే పిలుస్తామని ఓ టివీ ఛానల్లో కందాడై రామానుజాచార్యులన్నారు.

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధనలు
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

ఇంగ్లీష్ ఆరాధన సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు


సాయంకాల ఆరాధన
సా॥ 6గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.

## టివిలో ప్రసంగిస్తూ డా.జయపాల్ ఓ సారి ఇలా అన్నారు...



● థియాలజీ చేసేవారు సేవకు పనికిరారండి! అది చెప్పేందుకు పనికొస్తుంది.. మందను కాసేందుకు పనికిరాదు.

● చచ్చిపోయినవాని ఆత్మ శాంతి కొరకు ప్రార్థన చేయకండి. బ్రదికున్నప్పుడే చేయాలి.

● ఓ సారి నరకానికి వెళ్లిన వారిని గురించి ఎంత సొమ్ము హుండీలో వేసినా వారు పరలోకం వెల్లరు. అలా వేస్తుంటే అది మూఢభక్తి.

● ఈనాటి బోధకులు ప్రార్థన చేసుకోండని విశ్వాసులకు చెప్పరు. మేము ప్రార్థన చేస్తాం అంటున్నారు. విశ్వాసులూ అలానే ఉన్నట్టున్నారు. పాస్టర్లమీద ఆధారపడకండి. మీరు దేవునిమీద ఆధారపడి ప్రార్థన చేయండి. మీరే సాతానును తరిమేస్తారు.

● ఈరోజుల్లో కాపర్లు విశ్వాసులను మోసగించేస్తున్నారు.

● చాలామంది బైబిలు చదవరు. సెల్ ఫోన్‌లలో ఎస్ఎమ్ఎస్‌లు చదువుతుంటారు. అందరూ బైబిల్లో రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఓ అధ్యాయమైనా చదవాలి.

**ఇది విన్నవారు ఇలా అంటున్నారు... పెద్ద ప్రసంగీకులు అన్పించుకుంటూ టివిల్లోనూ సభల్లోనూ బోధిస్తున్నవారు తొలినాళ్లనుంచే ఇలా బోధిస్తే నేటి క్రైస్తవ్యం ఇలా ఉండకపోను కదాయని విచారం వ్యక్తపరుస్తున్నారు. దీనిపై మీరేమంటారో మాకు వ్రాయండి. - ఎడిటర్**

## డబ్బులిస్తారా? భోజనాలుంటాయా? అయితే..., బైబిలు నేర్చుకుంటాం!

◆ రెవరెండ్లు, డాక్టరేట్లు ఇస్తారా (అవి పనికిమాలిన వైనా పర్లేదు) ◆ పేర్లకు ముందర తగిలించుకుంటారు ◆ సేవకులమంటూ డబ్బాలు కొట్టుకుంటుంటారు. ఒంటరిగా విశ్వాసుల ఇండ్లకు వెళ్తుంటారు. ప్రార్థన(?) చేసి డబ్బు తీసుకుంటుంటారు. ( ప్రార్థన అనంతరం డబ్బులిచ్చేట్లు విశ్వాసుల్ని తయారుచేసేసారు మరి!) వేరే ఎవ్వరి బోధల్ని వినరాదంటూ విశ్వాసుల్ని కట్టడిచేస్తుంటారు.

**ఇదేనా నేటి సేవకులు మరియు బైబిలు నేర్పుతున్నాం మరియు నేర్చుకుంటున్నాం అంటున్న వారి ధోరణి!**

బైబిలు ద్వారా దేవున్నెరుగుటకు వారిస్తున్న విలువింతేనా? దేవునికిమనమెంత విలువిస్తామో.. అంతే మనమూ పొందగలం! ఏమంటారు..? (మాకు వ్రాయండి) - బ్రదర్ వైకెయార్.

| | |
|---|---|
| దేవుని వాక్యం కోసం పోరాటం..! | 3 |
| దేవుడే (వాక్యమే)మనకు శిరోధార్యం | 4 |
| పొద్దుపొడిచినప్పట్నుంచి పడుకొనేవరకు ఒకటే ఆరాటం... బతుకు పోరాటం! | 4 |
| తండ్రికి ఇష్టమైన కార్యము | 5 |
| దేవుడే మన దగ్గరకు..! | 5 |
| బోధకుల్లో సాతాను పిల్లలు! | 6 |
| అపవిత్రత | 7 |
| దేవుడు నిన్ను దీవించును గాక! | 8 |

సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఎ. ప్రభుకిరణ్ గారి
సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం

ఆకాశ ధాన్యం
(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం రూ. 350/- మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి



SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)

వివరాలకు :
09502828025

T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027




ఆయన అదుపాజ్ఞలలోనే సర్వ లోకాలు చలిస్తున్నాయి. ఏదీ ఆయన ఆజ్ఞను మీరుట లేదు. ఇది ఆలోచించువారికి సంభ్రమాశ్చర్యం. కానీ ఆయనకు స్వరూపాలమై.. ఆయన కుమారులు కుమార్తెలుగా ఈ లోకాన ఉన్న మనుష్యుల్లో ఎందరు ఆయన మాటలను వింటున్నారు? మరెందరు వాటికి లోబడుతున్నారు? ఆలోచించాలి. మనసుకు ప్రశాంతత చేకూరేది ఆధ్యాత్మికతలోనే. అందునా దేవుని వాక్యము (మాటలు) లోనేనన్నది నిర్వివాదాంశం!

దేవుని వాక్యమెరిగిన ప్రతి వారు దాన్ని ఎరుగని ఇతరులకు చేరవేయుట అందరికీ మేలు చేస్తుంది. లోకంలో గల వస్తువులను గురించి, మంచి చెడులను గురించి చర్చిస్తూ ఇతరులకు చేరవేయుటకు ఉత్సుకత చూపేవారెందర్నో చూస్తుంటాం. అందులో చెడుని చేరవేసే వారే దురదచెవులు గలవారు. మంచిని చేరవేసేవారు మన్నన పొందగలరు. మనమైతే దేవుని వాక్యాన్ని చేరవేయుటకు ఉత్సుకతను చూపాలి. అట్టి వారి జీవితాలెంతో ఆశీర్వదించబడతాయన్నది బైబిలు భరోసా. అందువల్ల లోకంలో అనేక చోట్ల ప్రజలు సుఖశాంతులతో అలరారుచుండుట చూడగలుగు తున్నాం, వినగలుగుతున్నాం. అందు మన ప్రాంతాలూ ఉన్నాయి. కోట్లాది కుటుంబాలున్నాయి. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నా.

దేవుడే సర్వలోకాలకు నాధుడు కాడను వారు ఈ విశ్వాన్ని గురించి పూర్తిగా చెప్పలేరు. నక్షత్రగ్రహ సముదాయాలకు అవి తిరిగే స్పీడును, తిరుగుటలోగల సమయాసమయాల తేడాలను ఎవరు నిర్ణయించారు? అంత కచ్చితంగా అవెలా తిరుగుతున్నాయంటే అట్టివారిదగ్గర జవాబు ఉండదు. ప్రతీరోజు శాస్త్రవేత్తలు ఈ విశ్వంలో వింతలను తెల్సుకుంటూనే ఉంటున్నారు. దానికి అంతులేదు. ఎందుకంటే కనిపెట్టింది 10వ వంతు, కని పెట్టాల్సింది ఇంకా 90 వంతులపైనే ఉందని వారే చెబుతుంటారు. అవును! అది నిజం!! అందుకు నిదర్శనంగా దేవుని గురించి, ఆయన జ్ఞానమైన యేసుక్రీస్తుని గురించి తెలిపే బైబిలు ఏమంటుందో చూద్దామా మరి.

**ఆయన ఊపిరి విడువగా ఆకాశవిశాలములకు అందము వచ్చును... ఇవి ఆయన కార్యములలో స్వల్పములు. ఆయనను గూర్చి మనకు వినబడుచున్నది మిక్కిలి మెల్లనైన 'గుసగుస' శబ్దముపాటిదే గదా. ★**

లోకాలను, ప్రస్తుత పరిస్థితులను గురించి దేవుడెంత చక్కని మాట వ్రాయించి ఉంచారో చదివారుగా. ఆయన కార్యాల్లో స్వల్పములేనన్నది దేవుని మాట. వాటిని వివేచించుట ద్వారా దేవునిని మనమెరుగుతుంది కేవలం గుసగుసల్లాంటిదేనని దేవుని వాక్యం సాక్ష్యమిస్తుంది. దేవున్నెరగాలంటే ఏం చేయాలి? బైబిలును పరిశోధించాలి. అపుడు లోకాలను గురించి తద్వారా దేవుని గురించి ఎరుగగలం. మన చేతిలో 'ఒకే' పుస్తకంగానున్న బైబిలును పరిశోధించుట ద్వారా సమస్తాన్ని తెలియజేయుటకు ఇష్టపడిన దేవుడెంత మంచివాడో! అట్టి దేవునికి కృతజ్ఞతలు చెబుతున్నా. దేవుని కుమారునిగా ఈ లోకానికి వచ్చిన యేసుక్రీస్తు దేవుని 'సర్వోన్నతత్వాన్ని' ప్రపంచానికి బయల్పరచారన్నది జగద్వితం. దేవుడెలా ఉంటారు? ఆయన ఉద్దేశ్యాలేంటి? ఆయన మననుంచి ఏం కోరుతున్నారు? తదితర విషయాలను మన ప్రభువైన యేసుక్రీస్తు తన బ్రతుకు కాలంలో తనయందు నెరవేర్చి చూపారు. తన జీవన విధానంద్వారా లోకంలో ఎందర్నో ప్రభావితం చేశారు. వాటిని గ్రంథస్థం చేశారు దేవుడు. ఆ గ్రంథమే బైబిలుగా మన చేతుల్లో ఉంది. అందున్న వాక్యాలు మన హృదయాల్లో నిండాలి. తద్వారా మన బ్రతుకులు పండుతాయి. హృదయం నిండినదాన్ని బట్టి నోరు మాట్లాడుతుందన్న దేవుని వాక్యం అందరిలోనూ నెరవేరాలి. అట్టివారే దేవుడు 'సర్వలోకనాధుడని' నిశ్చయంగా చెప్పగలరు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ద్వారానే లోకములు ఏర్పాడ్డాయన్న బైబిలు మాటనూ చెప్పగలరు. విన్నవారనేకులను ఒప్పించగలరు. తాము సుఖశాంతులతో జీవిస్తూ అనేకులను జీవింపజేయగలరు. అందుక్కారణం అట్టి వారందరూ జీవము గల దేవుని పూజిస్తూ... అనుసరించుటయే.

దేవుడు 'సర్వలోకనాధుడని' బయల్పరచే అనేక బైబిలు వచనాల్లో ఓ వచనం చదివి గ్రహించండి. సర్వాన్ని మనకింత సుళువుగా 'బైబిలు ద్వారా' తెలిపిన 'దేవునికి స్తోత్రము' చెల్లించండి.

వ ఆయన(దేవుని) సైన్యములారా... సూర్యచంద్రులారా... కాంతిగల నక్షత్రములారా... పరమాకాశములారా, ఆకాశముపైనున్న జలములారా యెహోవా ఆజ్ఞ ఇయ్యగా అవి పుట్టెను.. ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచియున్నాడు. "ఆయన వాటికి కట్టడ నియమించెను ఏదియు దాని నతిక్రమింపదు".

ఈ వివరణ మొదట్లో వివరించిన దానికి పైన చదివిన దేవుని మాటే ఆధారము. దేవుడెంత గొప్పవారో.. ఆయన కుమారుడైన యేసుక్రీస్తు లోకం కోసం చేసిన కార్యాలు, బోధలు ఎంత గొప్పవో ఆలోచించండి. సృష్టిని గురించి ఆలోచిస్తున్న కొలదీ దేవుని ఉన్నతత్వం అర్ధమవుతుంటుంది. దేవుడు ఓ మానవుని ఆనాడు ప్రశ్నించిన ప్రశ్నగా బైబిల్లోనున్న మరో దేవుని మాటను.. కాదుకాదు ప్రశ్నను చదవండి గ్రహించండి జవాబిచ్చేందుకు ప్రయత్నించండి. లేదా జవాబుకై బైబిలును పరిశోధించండి. ఆశ్చర్యకర సంగతులెన్నో నిరంతరం తెలుస్తూనే ఉంటాయి.

**నీవు ఇతనితో సమానుడవని మీరు నన్నెవనికి సాటి చేయుదురు అని పరిశుద్ధుడు అడుగుచున్నాడు.**

**మీరు కన్నులు పైకెత్తి చూడుడి 'వీటిని' ఎవడు సృజించెను? వీటి లెక్కచొప్పున "వీటి సమూహములను బయలుదేరజేసి వీటికన్నిటికి పేరులు పెట్టి పిలుచువాడేగదా."**

**తన అధిక శక్తిచేతను తనకు కలిగియున్న బలాతిశయముచేతను 'ఆయన' "యొక్కటియైనను విడిచిపెట్టడు" ★**

పై లేఖనాన్ని చదివారుగా! ఎంతో ఆశ్చర్యం కల్గించుటలేదూ.. దాన్ని గ్రహిస్తే ఆహా! దేవుని సర్వోన్నతత్వమెంతటిది అన్పించక మానదెవరికైనా. అట్టి దేవున్ని ఎవరితో పడితే వారితో సాటిచేయరాదు. విశ్వంలోగల నక్షత్రగ్రహ సముదాయాల సంఖ్య ఎంతో ఇప్పటికీ మనకు తెలియదు. కానీ దేవుడు వాటిని బయలుదేరజేస్తున్నాడని, వాటిలో ఒక్కదానినీ విడువక పేర్లుపెట్టి పిలుస్తున్నాడని తన సర్వోన్నతత్వాన్ని పై లేఖనం ద్వారా బయల్ప రచుకున్నారు. వాటితో ఏర్పడ్డవే లోకాలు. ఆ లోకాలకు నాధుడు దేవుడేనన్నది బైబిలు నిశ్చయంగా చెబుతుంది. కాబట్టి 'సర్వలోకనాధుడైన' దేవునిని ఎరిగేందుకు బైబిలును పరిశోధించండి. దేవుని పిల్లలుగా మారండి.. మీ మనసులు ఆయనవైపు మరల్చండి. అట్టి వారందరి హృదయాల్లోనూ దేవుడు స్థిరనివాస మేర్పరచు కొంటారు. అప్పుడు సమాధానము దానంతటదే వస్తుంది. అట్టి 'దేవునికి స్తోత్రము.'




**● యేసు కథ ● దావీదు కథ ● తప్పిపోయిన కుమారుని కథ ● బైబిల్ కథలు**

ఇవి మచ్చుకు కొన్నిమాత్రమే. ఇవి కథలా? కథల్లా చెప్పేవారందరూ బుద్ధిహీనులు. బైబిల్లో గల యథార్థాలను, చరిత్రను, వాటిని నిరూపించుటకు తగు ఆధారాలను దేవుడు లోకాన ఉంచారు. ఆ దేవున్నే బోధిస్తున్నామంటున్న అనేకులు బైబిల్లో వ్రాయబడిన వాటిని కథలుగా చెప్పుట అన్యాయం. కథల్లా చెప్పుటేగాక పుస్తకముద్రణలు కూడా చేయుట ఘోరాతిఘోరం. ఇవే కాకుండా వారికి తోచిన కథలను, బైబిల్లో గల యథార్థాలను కలిపి బోధిస్తూ విశ్వాసులను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. విశ్వాసులను వాక్యంలో బలపర్చుటకు బదులు కల్పనాకథలను చెప్పుటకు మొగ్గుచూపుతున్నారని, కలిపిచెరిపెడు అనేకులవలే ఉండొద్దన్న దేవుని వాక్యాన్ని పెడచెవినపెడుతూ అతిక్రమిస్తున్నారన్నది క్రైస్తవపండితుల వాదన.. ఆవేదన. యేసుక్రీస్తు తన బోధల్లో ఉపమానాలు చెప్పారు కదా అందుకే మేమూ చెప్తున్నామని వితండవాదానికి దిగుతూ తప్పించుకొనుటకు సంకోచించరు. ఇటువంటివారికి యేసుక్రీస్తు చెప్పినవి ఉపమానాలని, కథలు కావని తెలియదా? తెలిసినా 'లైట్'గా తీసుకుంటున్నారా? ఒకవేళ 'లైట్'గా తీసుకుంటే వారి 'లైట్' (దీపం) ఎక్కువకాలం వెలగదని తెలుసుకోవాలి. యేసుక్రీస్తు చెప్పిన ఉపమానాలన్నీ యథార్థాలు. కల్పిత కథలు చెప్పుటకు పబ్బంగడుపుకొనే ఎందరో నేటి బోధకులవంటివారు కారు. ఆయన నిత్యజీవానికి మనల్ని చేర్చే నిజాలను చెప్పిన ఒకే ఒక బోధకులని ఎరగండి. ఆయన బోధలకు నాడు అనేకులు మారారు. నేడు మారుతూనే ఉన్నారు. యేసుక్రీస్తు చేసిన బోధలకు కల్పిత కథలను జోడించి చెప్పుట హేయం. అట్టివారు మారుట దేవునికిష్టం. మారకపోతే వారికే నష్టం. -బ్రదర్ వై.ఎల్. రవిరాజు

**ఆల్ ఇండియా ఇండిపెండెంట్ చెర్చెస్ డయాసిస్**

**( Aiic-Diocese )**

## 1-171 / 1, అమ్రిత్ కాంప్లెక్స్, 4వ, అంతస్తు, స్నేహపురి కాలనీ, మోతి నగర్, హైద్రాబాద్ - 500018. తెలంగాణ రాష్ట్రం.

JAS-ANZ
An ISO 9001:2008



**సంప్రదించండి**

● మ్యారేజి లైసెన్సు ● $B^{th}$ (or) BD.
● $M^{th}$ (or) MD. ● DD డాక్టరేట్

ప్రభు సేవలో..
ఆర్చి బిషప్
డా॥ ఆర్.హ్యారి సెబాస్టియన్
MA.BEd.LLB.DD.

వివరములకు
8099576878
040 - 23831410
www.aiicdiocese.org
E-mail : aiicdiocese@mail.com

**లోకోక్తులు**

❖ నువ్వు నువ్వుగా ఉంటే, నిన్ను మించిన అర్హతలు ఉన్నవాళ్ళు, నీకంటే గొప్పవాళ్ళు ఎవ్వరూ లేనట్టే
- ఫ్రాంక్ జె. గిబ్లిన్

❖ ఇది చాలా క్లిష్టమైన సమస్య అనే సాకు వద్దు. క్లిష్టమైనది కాకపోతే అది సమస్య ఎందుకవుతుంది.

❖ వైఫల్యం ఎదురవగానే నిరాశ చెందకూడదు. అది కొత్త ప్రేరణకు పునాది కావాలి.

# వారు పంచిరి - వీరు ఉంచిరి

చరస్థిరాస్తులు అమ్మి ఆ సొమ్మును అపోస్తలుల పాదాలయొద్ద నాడున్న వారు 'ఉంచిరి'. ఆ సొమ్మును అక్కరగల వారి 'అందరికి' వారివారి అక్కరకొలదీ వారు 'పంచిరి'. ఇది బైబిల్ ద్వారా దేవుడు మనకు చూపిన మాదిరి.

మరి, నేడో?! అలా సేవకివ్వబడుతున్న సొమ్ముతో ఎవరికివారు తమ ఆర్థిక సామ్రాజ్యాలను స్థిరపరుచు కొంటున్నారు..'పోతున్నారు'. ఆ విధంగా ఆ 'సొమ్మును' తమయొద్దే ఉంచుకొంటున్నారు. అందుకే మనలో అనేకులు నాడున్న అపోస్తలులను గురించి, నేడున్న కొందరి సేవకులను గురించి మాట్లాడుతూ... 'వారు పంచిరి-వీరు ఉంచిరి' అంటున్నారు. సేవకివ్వబడిన సొమ్మును గురించి దేవునికి సక్రమలెక్క అప్పగించాలని, లేకుంటే సర్వనాశనం తప్పదనీ చర్చించుకుంటున్నారు.

**'వారుచూపిన మాదిరి' మరువకండి!**

క్రీస్తు, అపోస్తలుల బోధే 'క్రైస్తవనాడు'ది. బోధే కాదు.. ఆచరణ కూడాను.
'క్రైస్తవనాడు' చెప్పే బోధ భావం బైబిల్లో మీకు వాక్యరూపాన అగుపడుతుంది.

# బాప్తిస్మము విలువను గ్రహింపలేనివారు!

**సంఘాలు మారినప్పుడు, డబ్బులిచ్చే దొరలు, మిషనరీలు మారినప్పుడు, యెరూషలేము యాత్రకు వెళ్లినప్పుడు, వివాహ సందర్భాల్లోను, డబ్బుల కోసము, ఇతరేతర అవసరాల కొరకో బాప్తిస్మాలు తీసుకున్నవారు ఎక్కువైపోతున్నారు. అన్నిసార్లు బాప్తిస్మం తీసుకొనుట లేఖన వ్యతిరేకం. అది దేవునిలో భ్రష్టత్వం. ఈ విషయాలు ఇప్పుడు క్రైస్తవుల్లో చర్చలకు దారితీస్తున్నాయి. సత్యమేంటోనన్న వివరణ త్వరలో... చదవండి! చదివించండి!! భ్రష్టులతో శుభమని చెప్పకండి!!!**

- వైకెయార్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# దేవుని వాక్యం కోసం పోరాటం..!

**క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు 'వారందరు' హింస పొందుదురు. అయితే దుర్జనులును వంచకులును ఇతరులను మోసపరచుచు తాము మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు. ★**

క్రీసుయేసునందు సద్భక్తి ఉన్నవారి బ్రదుకులెలా ఉంటాయోనన్నది పై వాక్యం కచ్చితంగా తెలిపింది. మోసగళ్ల బోధల్లో ఏమేమి చెబుతారో, ఎలా మభ్యపెడతారో నేడు నేను మీకు ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. క్రైస్తవ టివి చానళ్లు చూసినా, బహిరంగ సభలకెళ్లినా విశ్వాసుల్ని బురిడీ కొట్టించే మాటల గారడీలు ..విన్పిస్తాయి.. కన్పిస్తాయి. హింస పొందడం నేరమన్నట్లు చెబుతారు. శోధన సహించువాడు ధన్యుడంటుంది లేఖనం. మీకు శోధనలే రావు అంటారు మాటల మాంత్రికులు. వీళ్ల బోధలే నిజాలైతే యేసు, ఆయన శిష్యులు వీరనుకునే ఆశీర్వాదాల్ని పొందని శాపగ్రస్తులా? ఆలోచించాలి! ప్రతి వారికి ఈ లోకాన హాయిగా బ్రతికేయాలనే ఉంటుందన్నది ఎవరు కాదనగలరు. దాన్నే డబ్బు చేసుకునేందుకు క్రైస్తవ బోధకులూ వాడుకొనుట హేయమైన సంగతి. కలిగియున్న వాటితోనే సంతృప్తిగా బ్రతకడమెలాగో నేర్పాల్సిన బోధకులు – విశ్వాసుల్ని ఆశల పల్లకీల్లో ఊరేగిస్తూ, ఊహల్లో విహరింపజేయుట మోసకరం. మోసగాళ్లు అంతకంతకు చెడిపోతారంటుంది వాక్యం. ఇలా అనేక సంగతుల మధ్య వాక్యాన్ని సరిగా విభజించి చదివి గ్రహింపని వారందరూ మోసపోతున్నారని ప్రతి ప్రాంతంలోను వింటున్నాం. ఎవరూ మోసపోరాదన్న ఓ సదాశయంతోనే 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ అట్టి మోసగాళ్ల దుర్భోధలపై పోరాటం చేస్తూనే ఉంది. చేస్తూనే ఉంటుంది. అందుకు మాకున్న బలం దేవుని వాక్యమే.

**పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను. ★**

తన బోధపై మోసగాళ్లు దండెత్తి, తమకనుకూలంగా దాన్ని మలచుకొని అనేకులను మోసగిస్తారని ఎరిగిన దేవుడు బోధకోసం పోరాడాల్సి ఉంటుందని పై వాక్యాన్ని నాడే వ్రాయించారు. నేటికీ అదే జరుగుతుంది.. జరుగుతూనే ఉంటుంది. అందుకే ప్రభువు – 'సమస్త జనులను శిష్యులుగా చేయుడి' అన్నారు. సమస్త జనులు శిష్యులైతే ఇక మిగిలిందెవరు? విశ్వాసులకు చోటెక్కడ? ఆలోచించాలి! శిష్యుల్నే ఎందుకు కోరుకున్నారు. తమ గురువైన యేసు చెప్పిన బోధకోసం పోరాడాలంటే వారు శిష్యులే అయ్యుండాలి కాబట్టి. లేకుంటే ఎలా పోరాడగలరు? 'క్రైస్తవనాడు' పాఠకులందరు యేసుక్రీస్తుకు శిష్యులుగా మారాలన్నదే మా బలమైన కోరిక. అప్పుడే దేవుని వాక్యం కోసం మరింత ఉధృతంగా పోరాటం చేయగలం. దుర్భోధకుల ఆట కట్టించగలం. దేవుని చిత్తాన్ని ఈ లోకాన నేరవేర్చగలం. ఆ నెరవేర్పులో మనకు అన్ని విధాలా సహకరిస్తున్న 'తండ్రీకుమారులైన' దేవునికి, యేసుక్రీస్తుకి స్తోత్రము చెల్లిస్తున్నా.

(ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరలా ఇవ్వడమైంది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.


'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



ఈ శీర్షికలో ఎన్నో జ్ఞానయుక్తమైన సంగతులు మీరు గ్రహించి ఉంటారని తలుస్తున్నాం.

మానవుని ఆలోచనలన్ని ఒకశాతం అయితే దేవుడు ఆలోచనలన్ని దానికి వంద రెట్లు అధికం. ఎందుకంటే మానవుడు దేవుడు సృష్టించిన సృష్టిని పరిశోధిస్తున్నాడు కాబట్టి, దేవుడు సృష్టిస్తేనే కదా మానవుని పరిశోధనలైన పరిశీలనలైనా. భూమిని గూర్చి మానవుడు తెలుసుకున్నది ఒక్క శాతమైతే దేవుడు తన "దివ్యజ్ఞాన గ్రంథమైన బైబిల్‌లో వందశాతం వ్రాయించారు. భూమి పండుతుంది అని అంటున్నారు ఎలా పండుతుంది? ఎందుకు పండుతుంది? ఎప్పుడు పండుతుంది? ఇలాంటి ఆలోచనలు శాస్త్రవేత్తలకురావు. ఒకవేళ వచ్చినా అది ప్రకృతి ధర్మం అని అంటారు. మనకైతే (క్రైస్తవులకైతే) దేవుడు ఆశ్యర్యకరమైన అంశాలు గల "66" చిన్న చిన్న పుస్తకముల సంకలనాలు ఒకే ఒక చక్కనైన గ్రంథంగా మన దగ్గర ఉంచారు. దేవుడు తన ఉద్దేశ్యాన్ని ఆ గ్రంథంలో ఉంచి మనలను తెలుసుకొమ్మని చెప్పారు.

భూమి పండేది మనకోసమేనని మునుపటి సంచికలో చదివారు. గాని భూమిని ఇప్పటి కాలంలో చూచినట్లయితే పండకపోవటం దానివల్ల ఎంతోమంది రైతులు చనిపోవటం మనం వార్తాపత్రికల్లోను, టి.వి.ల్లోనూ చూస్తున్నాం. దేవుడు భూమికి సారం ఇచ్చారు కదా మరి పండుటలేదేమని మనం ఒకసారి ఆలోచిస్తే దానికి కారణం మనమేనని తెలుస్తుంది. దేవుడు భూమిని శపించి ఎప్పటినుండి పండదని చెప్తున్నారోనని బైబిల్‌ను చూస్తే....

**అది ముండ్ల తుప్పను గచ్చ పొదలను నీకు మొలిపించును. ★**

ఆదిలోనే దేవుని శాపాన్ని పరోక్షంగా మనిషి పొందేశాడు. ఆదాము, దేవుడు చెప్పిన మాటను వినకపోవుట వలనే శాపం వచ్చిందని మనకు అర్థమవుతుంది. మొదటిలోనే తప్పు జరిగింది. మరి ఇప్పుడు దేవుడు మాట వినకపోవుట వలననే కదా సారవంతమైన భూమి కూడా నిస్సారం అవుతుంది. మనం చేసిన తప్పుకి దేవుడు భూమికి శిక్షవేశారు. ఎందుకంటే మనం బ్రతుకుతుంది భూమి మీదే కాబట్టి. భూమి తన సారాన్ని మరలా పొందుతుందా అని ఆలోచిస్తే... మానవులకొచ్చే ప్రతి సందేహానికి దేవుడు చెప్పిన మాటగా ప్రతి విషయానికి బైబిల్‌లోనే పరిష్కారం ఉంటుందనుట అతిశయోక్తి కాదు.

**మీరు నా(దేవుని) కట్టడలను బట్టి నడుచుకొని నా ఆజ్ఞలను ఆచరించి వాటిని అనుసరించి ప్రవర్తించిన యెడల 'మీ' వర్షాకాలములలో మీకు వర్షమిచ్చెదను. 'మీ' భూమి పంటలనిచ్చును. 'మీ' పొలముల చెట్లు ఫలించును. ★**

మనం ఆయన కట్టడలను బట్టి నడిచి ఆయన ఆజ్ఞలను పాటిస్తే అప్పుడు మనదనుకునే భూమి పండుతుంది, వర్షం వర్షిస్తుంది.

**ప్రజలందరు నిన్ను స్తుతించుదురు గాక అప్పుడు భూమి దాని ఫలములిచ్చును. ★**

పై వాక్యము దేవుడు ఎంతో బాధతో వ్రాయించిన వాక్యముగా మనకు కనబడుతుంది. ఎందుకంటే ఏ తండ్రైనా కొడుకు చేయి దాటిపోతుంటే తప్పనిసరిగా ఎంతో బాధతో "నువ్వు ముందు నా మాట విను అప్పుడు నీకు అన్నం పెడతాను" అని కోపంతో అంటారు. మరి దేవుడు కూడా విసిగిపోయి. తన ప్రవక్త నోట నుండి పలికిన మాట ఇది.

ప్రజలు స్తుతిస్తేనే భూమి పండుతుందని దేవుడు చెప్తున్నారు. దీనికి కారణం మనం దేవుని స్తుతించకపోవుటయే! దేవునికి ఒక గంట ఇస్తే మిగిలిన '23' గంటలు మన అవసరాలకే వాడుతున్నాం. దేవునికి ఒక గంట ప్రత్యేకంగా కేటాయించమని దేవుడు ఎక్కడా చెప్పలేదు. దివారాత్రులు ధ్యానించమన్నారు. ఆలోచించండి! ఆచరించండి! పత్రిక కొరకు ప్రార్థించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

# తల్లిదండ్రుల పేరుతో లేక తమ సంస్థల పేరులతోనైనా చేసేది దేవుని సేవా? ఎన్నటికీ కాదు.. కానేరదు!

## – బ్రదర్ వైకెయార్ రచన దేవుని వాక్యానుసారంగా...

## తదుపరి 'క్రైస్తవనాడు' ల్లో.

## పొద్దుపొడిచినప్పట్నుంచి పడుకొనేవరకు ఒకటే ఆరాటం... బతుకు పోరాటం!

పొద్దుపొడిచినప్పట్నుంచి పడుకొనేవరకు లోకమహిమే నడుపుతుందా? దాన్ని గమనించుకోవడమెలా? గమనించు కొనేందుకు ఇదికాస్త ఉపకరిస్తుంది. దీన్ని చదవండి!

లోకమహిమచే నడపబడినవారు దేవునికోసం చేయాలనుకున్నవి చేయకుండా లోకమహిమే తనిష్టప్రకారం తన పనుల వెంట వార్ని పరుగులెత్తిస్తుంది. దాన్ని గుర్తించి జాగ్రత్తపడాలి. లేకుంటే లోకాశల వల్ల వచ్చే అవిశ్రాంత జీవితంతో ఈ లోకాన తలమునకలై 'పోతారు'! పరలోకానికి దూరమౌతారు. ప్రతి దినాన్ని దేవుడు నిర్ణయించినట్లు మన జీవితంలో గడపాలి. అప్పుడే యేసు ఇచ్చు సమాధానమంటే ఎలా ఉంటుందో మనకు అనుభవపూర్వకంగా తెలుస్తుంది. ఆ సమాధానంతో కూడిన జీవితమే మరనేకులను యేసునొద్దకు నడిపిస్తుంది. క్రైస్తవజీవితమంటే ఇదే కదా!

– బ్రదర్ వైకెయార్.

## ...ఇవా దేవుని సేవలు?!

● చర్చి కడిగితే సేవ? ● చర్చిలో కుర్చీలు, చాపలు వేస్తే సేవ? ● వాల్‌పోస్టర్లు అంటిస్తే సేవ? ● మీటింగుల పాంప్లెట్స్ పంచడం సేవ?

ఇలా సేవంటూ లేఖనాల్లో అవగాహనలేని వారిని, అమాయకుల్ని, యవ్వనస్థులైన స్త్రీలను, యువతను వాడుకొంటూ తమ పబ్బం గడుపుకుంటున్న పాస్టర్లు ఉండుట దౌర్భాగ్యం. పాస్టర్ల కుటుంబాల్లో పిల్లలు, స్త్రీలు, యవ్వనస్థులు మాత్రం ఆ సేవలు(?) చేయరు! వారికి ఆ సేవల ద్వారా లభించే ఫలితం అక్కర్లేదా అని ఆ యా సంఘటనలను, తద్వారా వీధుల్లో జరిగే చర్చలను చూస్తున్న, వింటున్న అనేకమంది బాధపడుతున్నారు. ఆ పాస్టర్లు చేస్తుంది లేఖనానుకూలమా అని ప్రశ్నిస్తున్నారు. దీనికి అటువంటి పాస్టర్లేం చెబుతారో మరి!

- బ్రదర్ వైకెయార్

**లోకోక్తులు** ❁ భూమి మీద మనిషంత గొప్పవాడు లేడు. మనిషి మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు ❁ సత్యం తెలియని వాడు అజ్ఞాని కావచ్చునేమో గాని తెలిసి నిరాకరించు వాడు నేరస్థుడుతో సమానం.

## దేవుడే (వాక్యమే) మనకు శిరోధార్యం

ఆకాశమందును భూమియందును సముద్రములయందును మహాసముద్రములన్నిటియందును ఆయన తనకిష్టమైనదంతయు జరిగించువాడు.★

సృష్టిలో ప్రత్యేకమైనది భూమి. ఎందుకంటే భూమి మనిషి నివాసయోగ్యం గాబట్టి. విశ్వంలో అనేక గ్రహాలు భూమిని పోలియున్నాయని చెబుతున్నా అవి ఖచ్చితంగా నిరూపించబడలేదు. అలాంటి నివాసయోగ్యమైన భూమి ఇప్పుడు వేడెక్కుతుందని తీవ్ర మార్పులకు లోనౌతుందని, మంచు పర్వతాలు కరిగిపోతూ సముద్రమట్టాలు పెరుగుతున్నాయని, తద్వారా సముద్రంలో సునామీలు, భూకంపాలు వస్తున్నాయని తరచుగా వింటున్నాం. అలాగే కొన్ని ప్రాంతాల్లో సముద్రం ఒడ్డంతా నురగలతో నిండిపోతున్నాయన్న వార్తలు ఈ మధ్య సంచలనమే సృష్టించాయి. వీటన్నిటి పరిష్కారాలకే ఎన్నో వ్యయప్రయాసలు పడుతున్నారు శాస్త్రవేత్తలు. గత రెండేండ్ల క్రితం వరకు ప్రపంచం అంతమౌతుందనీ పుకార్లు షికార్లు చేసాయి. ఇలా ఎప్పటికప్పుడు వార్తలు పుడుతూనే ఉన్నాయి. ఇటువంటివి విని విని మనం కూడా పెద్దగా పట్టించుకోవడం మానేసాం. ఏదో ఆ సమయానికి కొంత ఆలోచించినా తరువాత వాటి ఊసే పట్టదు. ఎవరి యాతన వారిదే కదా! గాని విపత్తు వస్తుందంటే ఎవరికైనా కొంత ఆందోళనగానే ఉంటుంది. అంతెందుకు కొంచెం భూమి కంపిస్తేనే భయపడిపోతారు..బయటకు పరుగులు తీస్తారు. ఇక దానిపై చర్చోపచర్చలు జరుగుట షరామామూలే. జరిగింది జరగనిది తెగ ఊదరగొట్టేస్తారు. ఇతర ప్రజలను భయభ్రాంతులను చేసేస్తారు. అంతేగాని ఎందుకు ఇదంతా జరుగుతుంది? కారణమేంటి? ఒక్కప్పుడు అరుదుగా ఉండేవి ఇప్పుడు తరుచుగా వస్తున్నాయేంటని ఒక్కరూ ఆలోచించరు. అందుక్కారణాలు టివిల్లోగాని, పేపర్లోగాని వస్తే వింటారు, చదువుతారు.. తరువాత పక్కన పెట్టేస్తారు. ఎందుకంటే వీటన్నిటికి కారణం మనిషేగాబట్టి. ఇవన్నీ జరుగకుండా ఉండాలంటే మనిషి ప్రకృతి సమతౌల్యాన్ని నాశనం చేసే వస్తువులను వాడటం,



ఇతరేతుల పనులను చేయుట మానాలి. అది జరుగుట అసాధ్యం! అవి జరగకపోతే కొందరికి జీవనోపాధి పోతుంది. అంతెందుకు మనిషికి నిత్యావసరంగా మారిన సెల్‌ఫోనే అనేక విపత్తులకేగాక మనిషికి కూడా హానికరమైనదని చదువుకున్నాం. అలాగని సెల్‌ఫోన్ వాడకం మానివేయలేదు కదా. గనుక ఈ విపత్తులను ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవాలి. ఇదొక్కట్టే మనిషి చేతులో ఉంది. ఎదుర్కొనుటకు అనేక జాగ్రత్తలే చెబుతున్నారు. గాని అవి అంతగా ఆచరణలో లేవనే చెప్పాలి. గాని క్రైస్తవులమైన మనకు దేవుడే తోడని ప్రత్యేకంగా చెప్పలా? దేవుడు తోడుంటే ఎలాంటి విపత్తునైనా సులువుగా ఎదుర్కోవచ్చు. అదేలాగన్నది బైబిల్ వాక్యాల్లో సుష్పష్టం. ఓసారి ఆయన మహత్తుగల మాటలను చదువుదాం..

**దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు కావున భూమి మార్పునొందినను నడిసముద్రములలో పర్వతములు మునిగినను వాటి జలములలో ఘోషించుచు నురుగు కట్టినను ఆ పొంగునకు పర్వతములు కదలినను మనము భయపడము. కీర్తన 46 : 1-3**

పై వాక్యాన్ని చదివితే ఇప్పుడు జరుగుతున్న విపత్తులకు కారణాలు బైబిల్లో ఎన్నో చెప్పబడ్డాయి. ఆ యా విషయాలను వాక్య రూపాన సాక్ష్యార్థంగా క్రీస్తు పూర్వమే వ్రాయించిన 'దేవునికి స్తోత్రము'. భవిష్యత్తు ఎరిగిన దేవుడు తన పిల్లలకోసం వ్రాయించిన శిలాశాసనమది. ఆయనను నమ్ముకొన్నవారందరికి ధైర్యమిచ్చే వాక్యం. మనుష్యులను ఆశ్రయించుటకంటే దేవునిని ఆశ్రయించడం మేలని బైబిల్లో స్పష్టంగా వ్రాయబడింది. ఎందుకంటే మనిషి తన తాహతుకు సరిపడే సహాయం చేయగలడు. కాని, దేవుడు మనిషికంటే గొప్పవారు. ఈ సృష్టంతా ఆయన ఆధీనంలో ఉన్నదే. కాబట్టి తక్షణమే సహాయం చేసే సహాయకులాయన. యేసుక్రీస్తు తన శిష్యులతో ఓడ ప్రయాణం చేస్తున్నప్పుడు గాలివానలను ఏ విధంగా అదుపుచేసారో ఇప్పటికి ఎన్నో సార్లు చదువుకున్నాం. యేసుక్రీస్తు దేవుని కుమారుడుగాబట్టి ఆయనకు ప్రకృతి లోబడిందని మనం చెబుతున్నాం కూడా. అలాంటప్పుడు అవి మనకు లోబడవా? ఒకసారి ఆలోచించాలి! దేవుని బిడ్డలుగా బ్రతికే ప్రతి ఒక్కరికి ఈ ప్రకృతి దాసోహం అవాల్సిందే. ఒకవేళ ఆ ప్రదేశాన్ని నాశనం చేయాలని దేవుడు అనుకుంటే ఆయనను నమ్ముకున్నవారిని తప్పించేస్తారు. ఇదీ బైబిల్లో వ్రాయబడిన వాగ్దానమే. ఇంత అండ మనకు ఉన్నప్పుడు మనమెందుకు భయపడతాం చెప్పండి. దేవుని నమ్ముకున్నవారందరు ఆయన పనిని ముగించగానే వారిని ఆయనే తన అక్కున చేర్చుకుంటారు. అప్పటివరకు మరణమన్నది వారి దరిచేరదు. ఇది బైబిలు ద్వారా లోకానికి దేవుడు ఇచ్చిన భరోసా. అందుకు 'దేవునికి స్తోత్రము'.

– బ్రదర్ వై.ఎల్.రవిరాజు

## బిట్స్!

➤ ప్రపంచంలో ప్రజాస్వామ్య పరిపాలనను మొదట ఆమోదించింది 'గ్రీకులు'.
➤ 'జాతీయ మానవ హక్కుల కమిషన్'ను '1993'లో స్థాపించారు.
➤ సూర్యుడు ఉదయించే భూమిగా పేరు పొందిన దేశం 'జపాన్'.
➤ హిజ్రా యుగాన్ని స్థాపించిన సంవత్సరం 'క్రీ.శ.622'లో'.
➤ కాంతి కణసిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త 'న్యూటన్'.
➤ భారతదేశంలో మొదటి నగర కార్పొరేషన్ 'మద్రాస్'.
➤ కరెంటును 'అమ్మీటర్' పరికరంతో కొలుస్తారు.
➤ ఆంధ్రప్రదేశ్‌లో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లా 'కర్నూలు'.
➤ జైనమత స్థాపకుడు 'రుషభనాథుడు'.
➤ భారతదేశంలో రెండతస్తుల రైలును 'హౌరా – కోల్‌కతా' నగరాల మధ్య ప్రారంభించారు.
➤ మూడు గదుల గుండె ఉండే జీవికి ఉదాహరణ 'కప్ప'.
➤ మానవుడి హృదయంలోని గదుల సంఖ్య '4'.
➤ ఒకే జీవిలో పురుష, స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవాలు ఉంటే, ఆ స్థితిని 'ఉభయ లైంగికత' అంటారు.
➤ మైక్రోగ్రాము అంటే 'గ్రాములో వెయ్యోవంతు'.
➤ రాజ్యాంగం గుర్తించిన భాషలు '22'.
➤ 'ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్' పుస్తక రచయిత 'స్టీఫెన్ హాకింగ్'.
➤ ఆర్‌బిఐని జాతీయం చేసిన సంవత్సరం '1949'.

5 క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-30 సెప్టెంబర్ 2016

# తండ్రికి ఇష్టమైన కార్యము


బిషప్.ఎం.ఎ.పాల్

**"అయినను నా యిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక!"** – యేసుక్రీస్తు

ఇహలోక ఆశలను తీర్చుకోవాలని తీవ్రమైన వాంఛకంటే ఆత్మ సంబంధమైన నిత్యత్వమును గూర్చిన హృదయవాంఛ దైవచిత్తమును నెరవేర్చును. అంతేకాక దేవుని సంఘమునకు క్షేమాభివృద్ధిని కలుగజేయును. కాబట్టి నీవు ఈ లోకంలో చేసే ప్రతివిధమైన కార్యం నిత్యత్వంలో ప్రతిధ్వనిస్తుంది. యేసుక్రీస్తు ప్రభువు దేవుని చిత్తమును నెరవేర్చుటకు మాత్రమే తన భౌతిక జీవితమును కొనసాగించి యున్నాడు. " నా దేవా, నీ చిత్తం నెరవేర్చుట నాకు సంతోషము" కీర్తనలు 40:8.

యేసు " **ఆయన (తండ్రికి) ఇష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును కనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని"** చెప్పెను. తండ్రి ఏమి మాట్లాడుచున్నాడో కుమారుడు కూడా అవే మాట్లాడియున్నాడు. తండ్రి ఏమి చేయుట చూచుచున్నాడో, కుమారుడు కూడా అదే చేసి యున్నాడు. యేసుక్రీస్తు ప్రభువు ఎల్లప్పుడూ తండ్రి సన్నిధికి వెళ్లి ప్రార్థన చేసి ఆయన హృదయమును, ఆయన ఆశయాలను, తెలుసుకొని కేవలం తండ్రి చిత్తప్రకారం చేయుటకే జీవించియన్నాడు. ఆహారం కంటే దేవుని చిత్తమే ప్రాముఖ్యమని యేసుక్రీస్తు ప్రభువు ఉద్ఘాటించియున్నాడు. **యేసు వారిని (శిష్యులను) చూచి – "నన్ను పంపినవాని చిత్తమును నెరవేర్చుటకు ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమైయున్నది"** అని యోహాను 4:34లో సెలవిచ్చియున్నాడు. యేసుక్రీస్తు ప్రభువును వెంట ఉండి వెంబడించుచున్న శిష్యులు ఆయనను గూర్చి దేవుని యింటిని గూర్చిన ఆసక్తి ఆయనను భక్షించుచున్నదని సాక్షమిచ్చియున్నాడు. **ఆయన శిష్యులు – నీ యింటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించునని వ్రాయబడినట్లు జ్ఞాపకం చేసికొనిరి.** యోహాను 2:17.

యేసుక్రీస్తు ప్రభువు ఆత్మ, ప్రాణ, శరీర విషయములలో ముమ్మాటికి తండ్రిని ప్రతిబింబించి యున్నాడు. నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు. తండ్రియందు నేనును, నాయందు తండ్రియు యున్నాము. తండ్రి నాయందు నివసించుచు తన క్రియలు చేయు చున్నాడు అని ఫిలిప్పు తో స్పష్టంగా, ధైర్యంగా చెప్పగలిగారు. నన్ను పంపినవాని చిత్త ప్రకారము చేయ గోరుదును గాని, నా యిష్టప్రకారము చేయ గోరను. ఇది యేసుక్రీస్తు యొక్క సాక్ష్యము. ఆయన రక్షించిన బిడ్డలముగా మనము కూడా మన సొంత ఆశలు నెరవేర్చుటకు జీవించకూడదు. ప్రతి విషయములోను ప్రతి సందర్భములోను దేవుని చిత్తమును గ్రహించుకొని ఆ ప్రకారము జీవించబద్ధులమై యున్నాము. అపోస్తలుడైన పౌలు ఈ సత్యమును బాగుగా గ్రహించి, ఈ విధముగా తెలియజేసి యున్నాడు. **"నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరం ఆత్మకును, ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇది యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవి చేయనిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. మీరు ఆత్మచేత నడిపించబడిన యెడల ధర్మశాస్త్రమునకు లోనైన వారుకారు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి. అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, వ్యభిచారం, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలగునవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యము స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను"** (గలతీ 5:16–21).

**"క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని ఇచ్ఛలతోను, దురాశలతోను సిలువ వేసియున్నారు"** (గలతీ 5:24).

అంతేగాక "శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను (నశించిపోయే) పంట కోయును. ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్యజీవమను పంట కోయును" అని గలతీ సంఘమునకు హెచ్చరిక చేయుచున్నాడు (గలతీ 6:8).

దేవుని చిత్తమును కేవలము ప్రార్థన ద్వారాను, పరిశుద్ధ దైవలేఖనములను క్రమపద్ధతిలో అనుదిన పఠనము చేయుటవలనను తెలిసికొనగలము. పరిశుద్ధాత్మ సహాయం లేనిదే మనము దేవుని హృదయవాంఛలను నెరవేర్చలేము. దావీదునుగూర్చి ప్రభువు – నేను యెష్షయి కుమారుడైన దావీదును కనుగొంటిని అతడు నా ఇష్టానుసారుడైన మనుష్యుడు, అతడు నా ఉద్దేశ్యములన్నియు నెరవేర్చునని సాక్ష్యమిచ్చినట్లు మనలను గూర్చి కూడా సాక్ష్యమియ్యగలడా? దినములు చెడ్డవి గనుక సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందునిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తము ఏమిటో గ్రహించుకొనుడి. ఆత్మపూర్ణులై యుండుడి. ఎల్లప్పుడు సంతోషముగా ఉండుడి. ఎడతెగక ప్రార్థన చేయుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక పరిశుద్ధతయందును, ఘనతయందును తనతన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది ఎరిగియుండుటయే దేవుని చిత్తము. పరిశుద్ధులగుటకే దేవుడుమనలను పిలచెను గాని, అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు. ఈ విషయములను ఉపేక్షించువాడు మనుష్యుని ఉపేక్షింపడు గాని మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవునినే ఉపేక్షించుచున్నాడు. క్రీస్తు శరీరమునందు శ్రమపడెను గనుక మీరును అట్టిమనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీరవిషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలమందు ఇకమీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనక దేవునికి ఇష్టానుసారముగా నడచుకొనునట్లు పాపముతో జోలి ఇకనేమియు లేకయుండును. మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితోకూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు (దేవునికియ్యవలసిన స్థానమును మనుష్యులకు గాని, డబ్బుకి గాని, వస్తువులకు గాని ఇచ్చుటయే ఆత్మసంబంధమైన విగ్రహారాధన) మొదలైనవాటియందు నడచుకొనుచు, అన్యజనుల ఇష్టం నెరవేర్చు చుండుటకు గతించిన కాలమే చాలును. మనలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగుచున్నవి? మన అవయవములలో పోరాడు మన భోగేచ్ఛలనుండియే గదా! మనం మేలు ఆశించుచున్నాముగాని మనకు దొరకుటలేదు. మన భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో దేవునిని ప్రార్థించినట్లయితే మనకేమియు దొరుకదు. మనలో జారత్వమేగాని, ఏ విధమైన అపవిత్రతయేగాని, లోభత్వమేగాని (పిసినితనం) వీటిపేరైననూ ఎత్తకూడదు. ఇదే పరిశుద్ధులకు తగినది. కృతజ్ఞతవచనమే మనము పలుకవలెను గాని, బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్ఛరింపకూడదు. ఇవి మనకు తగదు. వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైనను, లోభియైనను, క్రీస్తుయొక్కయు, దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మనకు నిశ్చయముగా తెలుసు. మనము పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నాము. మనము మన సొత్తుకాదు. విలువపెట్టి కొనబడిన వారము. గనుక మన ఆత్మ ప్రాణదేహములతో ఆయనను మహిమపరచ బద్ధులమైయున్నాము. కనుక ఈలోక ఆశలను నెరవేర్చుటలో శాపము, నష్టము, బాధ కలుగుటతప్ప మరియే ప్రయోజనము లేదు. మనము లోకమునకు, లోకమునకు మనము సిలువవేయబడాలి. ప్రతిదినము మనలను పరీక్షించుకొనుచు, మనుష్యులను సంతోషపెట్టువారు చేయునట్లు కంటికి కనబడుటకై కాక, క్రీస్తుదాసులమని ఎరిగి దేవుని చిత్తమును మన:పూర్వకముగా జరిగించుచు మనుష్యులకు చేసినట్లుకాక, ప్రభువునకు చేసినట్లే ఇష్టపూర్వకముగా సేవ చేయాలి. వాక్యము చెప్పినట్లు అన్నియు చేయదగినవి కావు అన్న సత్యమును మాటిమాటికి జ్ఞాపకము చేసికోవాలి. అప్పుడు మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగును. యేసుప్రభువువలె నా ఇష్టము కాదు. నీ చిత్తమే సిద్ధించును గాక అని చెప్పగలవారమై యుండవలెను.

# దేవుడే మన దగ్గరకు..!

సేవకు సహకరిస్తే ఆశీర్వదించ బడతారేగాని నశించిపోరన్నది లేఖనసత్యం. అయితే సహకారమేదైనా నిస్వార్థంగా ఉండాలి. అలా సహకరించే వారు నేడు క్రైస్తవుల్లోనూ, క్రైస్తవేతరుల్లోనూ ఎందర్నో మనం చూస్తున్నాం. వారు దినదినాభివృద్ధి చెందుట వింటున్నాం.. చూస్తున్నాం. నిస్వార్థంగా సహకరించేవారు చెడిపోయినట్లు చరిత్రలో కూడా లేదన్నదే అత్యధికుల భావన. గత దశాబ్దాలుగా కొందరైతే నిస్వార్థంగా సహకరించుటకు ఓ మినిస్ట్రీయో లేక ఓ సంస్థనో స్థాపించుట చూస్తున్నాం. ఆ ఆఫీసుల్లో పనిచేస్తున్నవారు, వారి కుటుంబీకులు కూడా అటువంటి



**నిస్వార్థసేవ 'దేవుని చెంతకు' దగ్గరమార్గం. మరో అడుగు ముందుకువేసి సువార్త చేస్తూ సహకరిస్తే దేవుని దగ్గరకు మనం వెళ్ళక్కర్లేదు. ఆయనే మన దగ్గరకు వస్తారు.**

మనోభావాలు కలిగుండాలి. లేకపోతే అనేక తప్పులు జరుగుట తథ్యం. తద్వారా అబాసుపాలౌతారు. ఇదీ మధ్యకాలంలో చూస్తున్నాం. సంస్థలోనైనా, కుటుంబాల్లోనైనా స్వార్థమనేది ఎప్పుడైతే ప్రారంభమైందో ఇక నిస్వార్థసేవకు తెర దించినట్లే. వారు సహకరించలేరు. సహకరించనివ్వరు. తద్వారా వచ్చేది అప్రతిష్టే. కాబట్టి తగుజాగ్రత్తలతో ప్రణాళికాపూర్వకంగా సేవన్నది చేస్తూ ముందుకుసాగాలి. ఇప్పుడీ విషయాన్ని ఎందుకు చర్చిస్తున్నానంటే... నిస్వార్థసేవ 'దేవుని చెంతకు' దగ్గరమార్గం. మరో అడుగు ముందుకువేసి సువార్త చేస్తూ సహకరిస్తే దేవుని దగ్గరకు మనం వెళ్ళక్కర్లేదు. ఆయనే మన దగ్గరకు వస్తారు. ఈ విషయం తెలియక కొందరు సేవంటూ తెలిసి కొన్ని, తెలియక కొన్ని తప్పులు చేస్తూ దేవునికి దూరమైపోతున్నారన్న అనేకుల వేదనే కారణం. అందుకే చర్చిస్తున్నా... మీరు దేవుని లేక దేశ సేవలో ఉంటే ఒకసారి ఆలోచించండి.

– వై.ఎల్. రవిరాజు


## SCRIPTURAL NAMES OF JEHOVAH



*S.R.Tirugulla,* Church of Christ
Cheepurupalli, Vzm Dist. A.P.

| Sl.No. | Name | Referance | Meaning |
|---|---|---|---|
| 1. | Jehovah - Jireh | Gen. 22:14 | Jehovah will provide |
| 2. | Jehovah - Ropheca | Exo. 15:26 | Jehovah that health thee |
| 3. | Jehovah - Nissi | Exo. 17:15 | Jehovah my banner |
| 4. | Jehovah - Eloheka | Exo. 20:2,5,7 | Jehovah thy God |
| 5. | Jehovah - Mekaddishkem | Exo. 31:13 | Jehovah that doth sanctliy you |
| 6. | Jehovah - Shalom | Judg. 6:24 | Jehovah send peace |
| 7. | Jehovah - Tsebahoth | I Sam. 1:3 | Jehovah of hosts |
| 8. | Jehovah - Heleyon | Psalm. 7:17 | Jehovah Most high |
| 9. | Jehovah - Rohi | Psalm. 23:1 | Jehovah my shepherd |
| 10. | Jehovah - Hoseenu | Psalm. 95:6 | Jehovah our maker |
| 11. | Jehovah - Eloheenu | Psalm. 99:5,8,9 | Jehovah our God |
| 12. | Jehovah - Tsidkenu | Jerm. 23:6 | Jehovah our rightourness |
| 13. | Jehovah - Shahmmah | Ezk. 48:35 | Jehovah is there |
| 14. | Jehovah - Elohay | Zech. 14:5 | Jehovah my god |

Advt.


**తల్లిదండ్రుల పేరుతో లేక తమ సంస్థల పేరులతోనైనా చేసేది దేవుని సేవా? ఎన్నటికీ కాదు.. కానేరదు!**

– బ్రదర్ వైకెయార్ రచన దేవుని వాక్యానుసారంగా... తదుపరి 'క్రైస్తవనాడు' ల్లో.

# అనేక క్రైస్తవ ఇండ్లు.. వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయి - బ్రదర్ వైకెయార్

రాబోవు 'క్రైస్తవనాడు' ల్లో



## చాకిరేవు



-ఎడిటర్

# బోధకుల్లో సాతాను పిల్లలు!

దేవుడు.. దేవుడు.. దేవుడు... నోరు విప్పితే చాలు! అటువంటి బోధకుల నోటంట వచ్చే పదమదే. ఎవరితో మాట్లాడినా వారి నోటంట వచ్చేది, అడక్కపోయినా ఇచ్చేది ఆ పదమే! దేవుడన్న పదం వాక్యానికి ప్రతిరూపం. వాక్యాన్ని అందరికీ చేరవేయుటే యేసుక్రీస్తు మనకప్పగించిన ఒకే ఒక 'పని'. మరి ఆ పని చేస్తున్న వారిని సాతాను పిల్లలని ఎందుకంటున్నారు అన్న ప్రశ్న మీకొస్తే.. దానికి జవాబే ఈ వివరణ.. ఇక చదవండి!

లోకంలో మనకు కన్పడే బోధకుల్లో అనేకమంది సాతాను పిల్లలే. కాని, వారు వేసుకున్న ముసుగుమాత్రం దేవునిది. బైబిల్లో చెప్పినట్లు 'గొర్రె చర్మం కప్పుకున్న క్రూరమైన తోడేళ్ల' కోవకు చెందినవారే అట్టివారు. వారు దేవున్ని అనగా వాక్యాన్ని ఇతరులతో పంచుకున్నంత లేక ఇచ్చేంత సులువుగా తమ దగ్గరున్న 'ధనాన్ని' మాత్రం ఇవ్వలేరు. వాక్యాన్ని మాత్రం అవతలి వారు ఎంత నీరసించిపోతున్నా గమనించక చెబుతూనే ఉంటారు.. తామో గొప్ప బోధకులమన్నట్లు, వారి దగ్గరకొచ్చిన వారు ఎందుకొచ్చారో, వారి పరిస్థితేంటో, వారి అవసరాలేంటో కూడా వీరికి పట్టదు. అవి అడిగితే దైవానుజ్ఞ ప్రకారం తీర్చాల్సి వస్తుందన్న భయం. తీర్చాలంటే 'ధనం' వెచ్చించాలి. 'దైవాన్ని' ఇవ్వడమే సులువు.. 'ధనాన్ని' ఇవ్వడం ప్రాణసంకటం అట్టి వారికి. పోనీ వారి దగ్గరున్న ధనమైనా వారి కష్టార్జితమా? అంటే కానే కాదు. అది విదేశీ స్వదేశీయులిచ్చిన 'దానం'. వారు సేవకై దాన్ని వీరికిస్తారు 'కానుకగా'! దాన్ని వీరూ అదే విధంగా ఇక్కడున్న అక్కరగల వారికి చేరవేస్తే అది కానుకగానే ఉంటుంది. అందుకు విరుద్ధంగా వీరికి 'ఆస్తులు'గా మారి, వారి కుటుంబీకుల్ని మాత్రమే కోట్లాధిపతులుగా చేస్తుంటే మాత్రం అది ముష్టార్జితమే అవుతుందంటారు లేఖనాల్లో పట్టున్నవారు. అటువంటి బోధకులందరూ సాతాను కార్యాలను ఈ లోకాన జరిగిస్తూ, సేవ విస్తరించకుండా స్థలాలుగా, పొలాలుగా, విలాసవంతమైన భవనాలు, కార్లుగా తమకివ్వబడిన 'ధనాన్ని' మార్చుట దైవద్రోహం. అందుకు తగ్గ ప్రతిఫలం అనుభవించిన వారెందరో మన తెలుగు రాష్ట్రాల్లోనే ప్రతి జిల్లాలో కన్పడుతున్నారని వాక్య ప్రేమికులు చెబుతూనే ఉంటారు. దేవుడు చూస్తూ ఊరకుంటారా? ఎన్నటికీ ఊరుకోరు. అలా ఊరకుంటే ఆయన దేవుడెలా అవుతారు. అందరియెడలా దేవునికి దీర్ఘశాంతముంటుందే గాని శాశ్వత శాంతముండదని బైబిలునుబట్టి గ్రహించాలి.

దేవుని దీర్ఘశాంతం అట్టి వారి బ్రతుకుల్లో ముగియకమునుపే వారు దేవుని పిల్లలుగా మారాలి. వారు పోగేసుకున్న 'ఆస్తులు' వారి మనసుకు శాంతిని ఇవ్వలేవన్నది ఎరుగని వారు దైవ బోధలెలా చేస్తారు? ఆ ఆస్తులే వారి కుటుంబాల్ని చిద్రం చేస్తున్నప్పుడు సాతాను వారియెడల ఎంత బలంగా పనిచేసాడో లోకానికి తేటతెల్లమవుతుంది. ఆ పరిస్థితి ఎవరికీ రాకూడదన్నదే మా ఆవేదన. బోధకులే అలాగైతే మరి విశ్వాసుల మాటేంటి, విశ్వాసులు బోధకుల్ని గుడ్డిగా అనుసరించే రోజుల్లోనే మనమున్నాం. ఈ స్థితి మారాలి. విశ్వాసులు వాక్యాన్ని ఎరగాలి. తప్పు చేస్తున్న బోధకులెంతటివారైనా హెచ్చరించాలి.. అప్పుడే దేవుడు వారియెడల తీర్పుతీరుస్తారు. ఇది లేఖనం తెలిపే సత్యం. అందరూ ఆచరించుట అవశ్యం.

### దేవుని పిల్లలెలా ఉంటారు?

అపోస్తలులే మనకు మాదిరి. ఏదీ రాయించడం దేవుడు మరువలేదు. ఆ మాటలే మనకు తీర్పు తీరుస్తున్నాయన్నది ఎరుగుటే విజ్ఞుల లక్షణం. సేవకు అనేకులు తమ స్థిర చరాస్థులను అమ్మి 'నాడు' అపోస్తలులకిచ్చారు. వారు అక్కడున్న అక్కరగల వారికి వారి వారి 'అక్కరతల' చొప్పున పంచేసేవారు. అందుకే వారు ప్రముఖులయ్యారు. మనచే ప్రతి నిత్యం వారి పేర్లను చదివించుకుంటున్నారు. లోకానికి చెప్పబడుతున్నారు. బైబిల్లో సువార్తికులు పత్రికలు వ్రాసిన వారి పేర్లు చెప్పకుండా తండ్రియైన దేవున్ని, దేవుని కుమారుడైన యేసుక్రీస్తుని గురించి చెప్పసాధ్యమా? ఆలోచించాలి! అసాధ్యం సుమా! మరి నేడు? సేవకివ్వబడిన 'సొమ్ము' ఆస్తులుగా మార్చుకున్న వారందరు ఎవరికి పిల్లలు? సాతానుకేగా! చెప్పినదానికి భిన్నంగా చెప్పేవారు, చేసేవారందరూ సాతాను పిల్లలే. అందెట్టి సందేహము మీకు ఉండక్కర్లేదు. విశ్వాసులిస్తున్న సొమ్ము కష్టార్జితం. అది సేవకు అక్కరగానే 'సద్వినియోగమవాలి'. బోధకులు ఆస్తులుగా మారి 'పోతే?' వారి కుటుంబాలు ఆ సేవను ముందుకు తీసుకెళ్లగలవా? ఆ సామర్ధ్యం ఆ యా బోధకుల కుటుంబీకుల్లో కన్పడుతుందాయని పరిశీలించాల్సింది వారి యొద్దకు వెళ్తూ వారికి సొమ్ములిస్తున్న వారే సుమా!

అందర్ని నిరంతరం చూచే దేవుని గురించే మన బోధలు. అందుకు అనుకూలంగానే లోకాన మన బ్రదుకుల్లో ఆశలుండాలి. అత్యాశలుండరాదు.. అత్యాసక్తి 'వాక్యం' యెడల ఉండాలి. 'లౌక్యం' యెడల కూడదు.

**యేసు తిరిగి వారితో ఇట్లనెను - పిల్లలారా, తమ ఆస్తియందు నమ్మికయుంచువారు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో దుర్లభము** ★

'దురాశ'లతో ఆస్తులు తమ కుటుంబాల్ని కాపాడగలవన్న గుడ్డి నమ్మకాన్ని కలిగి ముష్టి సొమ్ముతో ఆస్తులు పోగేసుకుంటున్న వారందరూ దైవ వ్యతిరేకులు.. దైవ ద్రోహులు.. సాతాను పిల్లలు. వాక్యాధారాన్ని బట్టి బోధించే బోధకులను విశ్వాసులు గుర్తించి ప్రోత్సహించాలన్నదే లేఖనాల్లో పట్టున్న వారి ఆశ. అట్టి ఆశను తీర్చే దేవున్నే కలిగున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

# .....ఢీకొట్టి చూడండి! మరింత నేర్చుకోండి!!

'క్రైస్తవనాడు'లో బ్రదర్ వైకెయార్ మరియు వారి కుటుంబీకులు ఇస్తున్న వివరణలను కొందరు ధుర్భోధకులు తట్టుకోలేక బురదజల్లే కార్యక్రమాలు మొదలెట్టినట్లు వింటున్నాం. అట్టివారికి మాదో విన్నపం! మీకు చాతనైతే బైబిలునుబట్టి వాటిని తప్పని నిరూపించే వివరణ విశాఖలోనున్న 'క్రైస్తవనాడు' ప్రధాన కార్యాలయానికి వ్రాయండి. అందరి మేలు కొరకు, లేఖనాల్లో మరింత ఎదిగేందుకు వాటిని ఉచితంగానే ప్రచురించుటయేగాక వాటిపై తగిన విధంగా ప్రతిస్పందిస్తామని బ్రదర్ వైకెయార్ చెబుతున్నారు.

ఏ జ్ఞానమూ లేని అజ్ఞానపు కబుర్లతో, దొంగసాక్ష్యాలతో తామో గొప్పవారమంటూ మీ చుట్టూ ఉన్న మందను మోసం చేస్తూ భ్రమకు గురిచేయగలరేమోగాని, 'క్రైస్తవనాడు' దగ్గర మీ దుర్భోధలు, దొంగసాక్ష్యాలు చెల్లవు. సత్యమేంటో తిరిగి ప్రశ్నించలేని విధంగా 'క్రైస్తవనాడు' ఇప్పటికెన్నిసార్లో వివరించింది.. నిరూపించింది. నిరూపిస్తూనే ఉంటుంది. అందుకు 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తూ 'క్రైస్తవనాడు' కుటుంబం మీ కోసం మా అనుదిన కుటుంబ ప్రార్ధనల్లో గుర్తుచేసుకుంటున్నామని తెలియజేస్తున్నాం. మా కొరకును ప్రార్ధించమని అందర్ని కోరుతున్నాం.

– రాష్ట్రవ్యాప్త వాక్యాసక్తిపరులు.

## అంతర్జాతీయ (ఇంటర్నేషనల్) ప్రసంగీకులు / చాలెంజర్లు / పేర్లకు ముందు బిరుదులు / రకరకాల వరాలు...

గలవారంటూ సొంత డబ్బాలు క్రైస్తవ బోధకుల్లో ఈ మధ్యకాలంలో మరీ ఎక్కువగా కన్పడుతున్నాయి. బేరీజు వేసి చూస్తే ఆయా సొంత డబ్బాలకు వారు అర్హులే కారన్నది తెలిసిపోతుంది. అయినా, క్రీస్తు చేయమన్న 'సేవ'(పని) కి అవి అవసరమా? మరెందుకు ఈ పనికిమాలిన పోకడలంటూ విశ్వాసులెందరో ప్రశ్నిస్తున్నారు. ఆ ప్రశ్నలకు అటువంటి వారేం జవాబివ్వగలరు? అట్టివారిని వీలున్నంతమట్టుకు సంప్రదించి జవాబులు రాబట్టేందుకు మా వంతు ప్రయత్నం మేం చేస్తాం. విషయాలను పాఠకులకు చేరవేస్తాం. - బ్రదర్ వైకెయార్

## చెప్పుట మా వంతు! వినుట, వినకపోవుట మీ వంతు!!





# సేవన్నది ఒకప్పుడేనా...? ఇప్పుడు లేదా....?!

కొండల్లోను, కోనల్లోను, అడవుల్లోను, గ్రామాల్లోను, రవాణా సదుపాయల్లేని ప్రాంతాల్లోను క్రీస్తునెరుగని వారికి 'సువార్త' చెప్పి... సహకరించేది మీ జీవితాల్లో ఒకప్పటిదేనా? లేక ఇప్పుడూ ఉందా?

అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఉండాలి. జీవితాంతం వరకు మన బ్రతుకుల్లో అట్టి పరిచర్య కన్పడాలి. అలా ఉన్నవారే క్రీస్తు పరిచారకులు. అప్పటి సేవనుబట్టి దేవుడిచ్చిన దాంతో ఇప్పుడు విలాసాలు వెలగబెట్టువారు దేవుని ఆశను అడియాశగా మార్చినవారే. ఇది అనేకమంది లేఖనపండితుల మాట! చెవినబెట్టి ఆచరించండి. మరింత దీవెనకు పాత్రులవండి. దేవుడిచ్చిన దాంతో సేవ చేయక దోచుకున్నవారు, దాచుకున్నవారు లోకంలో సాక్ష్యం పోగొట్టుకొని నశించుట చూచాం. కాబట్టి దైవచిత్తానికి వ్యతిరేకులై దైవోగ్రతకు పాత్రులవకండి. జాగ్రత్త సుమా.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
16-30 సెప్టెంబర్ 2016

# అపవిత్రత

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్', రాం నగర్, (హైదరాబాద్)



నీవు నీ హృదయములో నుండి తొలగించుకొనవలసిన మరియొక పాపము **'అపవిత్రత'**. మనము ఆరాధించే దేవుడు పవిత్రుడు, నిర్దోషి, నిష్కల్మషుడు, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నావాడు కాబట్టి ఆయన పిల్లలమైన మనము ఆయనను పోలి పవిత్రముగా జీవించాలి. అపవిత్రుడు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేడని అపొ.పౌలు తన పత్రికలలో వ్రాస్తున్నాడు.

**'వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైయున్న లోభియైనను క్రీస్తు యొక్కయు దేవునియొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును.'**

కాబట్టి మన హృదయములో నుండి సమస్తమైన అపవిత్రతను తొలగించుకొని ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకోవాలి. యేసు రక్తము సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేస్తుంది.

**'మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.'**

- 1యోహాను 1:9

మన గృహములోనైనా, మనము వేసికొనే బట్టలమీదైనా మురికి పడితే అది తొలగించుకొనే వరకు మనకు నెమ్మది ఉండదు. దానిని పోగొట్టుకోవడానికి ఎన్నో ప్రయత్నములు చేస్తాము. ఆలాగుననే నీ హృదయము ఎప్పుడూ పవిత్రముగా ఉండాలనే తపన నీకుండాలి. దేవుడు విశ్వాసిని గొఱ్ఱెలతో పోల్చాడు. ఎందుకంటే గొఱ్ఱెకు ఏదైనా మురికి అంటితే ఎన్ని ప్రయత్నములు చేసైనా దానిని వదిలించుకుంటుంది. కొందరు కడిగిందే కడుగుతు శుభ్రపరిచిందే శుభ్రపరుస్తు బాహ్యమైన పవిత్రత కొరకు ప్రయాసపడుతుంటారు. పరిశుద్ధాత్మకు ఆలయమైన నీ హృదయమును పవిత్రముగా కాపాడుకోవడానికి ఇంకెంత ప్రయాసపడాలి. ప్రతి ఉదయముననే యేసురక్త ప్రోక్షణ క్రిందకు రావాలి. ఈ పాప ప్రపంచములో ఇహలోక మాలిన్యము నిన్నంటకుండ పవిత్రునిగా కాపాడుమని ప్రార్థించాలి.

**'అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీరసంబంధమైనవారి అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి.'**

- యూదా 1:23

మానవుని శరీరమునకు ఆత్మకు మధ్య ఎప్పుడూ పోరాటమే ఉంటుంది. పరిశుద్ధాత్మచేత నింపబడినప్పుడు శరీరేచ్ఛలను జయించి ఆత్మానుసారముగా నడుచుకుంటారు. దైవకార్యములకు ప్రాముఖ్యత ఇస్తారు.

**'ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు.'**

- గలతీ 5:16,17

ఉదయమే లేచి ప్రార్థించాలి, వాక్యము చదవాలి, దైవ కార్యములు ఆసక్తితో చేయాలనే ఆశ నీకుంటుంది గాని శరీరము దానికి ఒప్పుకోదు. శరీరమును జయించాలంటే ఉపవాస ప్రార్థన చేయాలి. కొందరు క్రొత్త నిబంధనలో ఉపవాసముండే అవసరము లేదని అంటారు గాని యేసు ప్రభువే ఉపవాసముండి ప్రార్థించాడు. నీ శరీరము పాపపు ఇచ్ఛలకు ప్రేరేపిస్తుంది గాని ఆత్మనియమము ద్వారా పాపపు ఇచ్ఛలను అణచివేస్తు ముందుకు సాగాలి. శరీర కార్యములు నీలో ఉంటే దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేవు. అందుకే ప్రార్థన చేస్తే -

**'సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును.'**

- రోమా 16:20

అపవిత్రమైన తలంపులు పాపపు ఇచ్ఛలు నీలో ప్రవేశించినప్పుడే వాటిని అణచివేయాలి. మీ ఇంటికి దొంగ వస్తున్నాడంటే అతనిని ఆహ్వానించి టీ ఇచ్చి సోఫాలో కూర్చోబెడతావా? రాకుండ ఉండటానికి ఎంతో భద్రముగా తలుపుకు తాళము వేసి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాము. వానిని తరిమివేస్తాము. దొంగ దొంగతనము నాశనము కీడు చేయడానికే వస్తాడు. ఆలాగుననే సాతానుడు నీ హృదయములో ప్రవేశిస్తే దేవుడు నీకనుగ్రహించిన ప్రతి ఆశీర్వాదమును ఎత్తికొని పోతాడు. నిన్ను నష్టములోకి కీడులోకి నెట్టివేస్తాడు. కావున అపవిత్రమైన ఆలోచనలు చెరపెట్టి బంధించాలి. నీ తలంపులే క్రియారూపము దాల్చి నీ స్వభావము మారిపోతుంది. కాబట్టి ఎల్లప్పుడు పవిత్రమైన తలంపులతో నీ హృదయమును నింపుకోవాలి. అపవిత్రమైన మాటలు, అపవిత్రమైన క్రియలు, అపవిత్రమైన చూపులు మానుకోవాలి. నీ ఆత్మను దేహమును నశింపజేసి కీడు కలుగచేసే ప్రతి అపవిత్రమైన దానిని నీలో నుండి తొలగించుకోవాలి. నీ హృదయము నిండా దేవుని వాక్యము నింపుకుంటే పాపము జోలికి వెళ్లవు. ఆయన వాక్యము నిన్ను నిత్యము పరిశుద్ధమైన పవిత్రమైన మార్గములో నడిపిస్తుంది.

కొందరు యౌవనస్థులు అశ్లీల చిత్రములకు, అశ్లీల సాహిత్యమునకు బానిసలవుతారు. అది నీ కన్నుల గుండా ప్రవేశించి నీ హృదయమును అపవిత్రపరుస్తుంది. దాని ద్వారా నీ భవిష్యత్తు పాడవుతుంది. అందుకే అపొ.పౌలు భక్తుడు జారత్వమునకు దూరముగా పారిపోవుడని హెచ్చరిస్తున్నాడు.

**'జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేసియున్నాడు. మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి.'** - 1 కొరింథీ 6:18-20

మనము యేసు రక్తముతో కొనబడినవారము. మన విలువ ఎరిగి పాపము చేయడానికి భయపడాలి. క్షయమైన వెండి బంగారముల చేత మనము విమోచింపబడలేదు గాని పవిత్రుడైన యేసు రక్తము చేత విమోచింపబడ్డాము. అందుకే ఎల్లప్పుడు పవిత్రముగా జీవించాలి.

**'పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదుగాని అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా.'** - 1 పేతురు 1:18,19

**'నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి.'**

- 1 పేతురు 1:14-16

మన దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని నిత్యము కోటానుకోట్ల దూతలు ఆయనను స్తుతిస్తున్నారు. కావున ఆయన పవిత్రమైన రక్తము చేత విమోచింపబడిన మనము పరిశుద్ధముగా జీవించాలి. అపవిత్రమైన కార్యములు చేయకుండా దేహముతో దేవుని మహిమపరచాలి.

**'మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు.'**

- 1 కొరింథీ 3:16,17

నీవు దేహమనే దేవుని ఆలయమును ఎప్పుడూ పవిత్రముగా కాపాడుకోవాలి. ఎవరైనా దేహమనే ఆలయమును పాడుచేస్తే అట్టివారిని దేవుడు పాడుచేస్తాడు. అంటువ్యాధులు సోకితే అట్టివారిని, ఇతరులకు ఆ వ్యాధులు అంటుకోకుండా క్వారంటైన్ హాస్పిటల్‌లో వేస్తారు. అలాగే పాపమనే అంటువ్యాధి నీకు సోకకుండ, నీలో ప్రవేశించకుండ అట్టివాటికి దూరముగా పారిపోవాలి.

**'మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగియుండుటయే దేవుని చిత్తము.'** - 1థెస్సలో.4:3-5

నీవు జారత్వమునకు దూరముగా ఉండటమే దేవుని చిత్తము. మంటి ఘటములైన మనలో దేవుడు తన మహిమైశ్వర్యమును నింపాలంటే ఏ విధమైన అపవిత్రత నీకు సోకకుండ నీ ప్రవర్తనను జాగ్రత్తగా కాపాడుకోవాలి. పరిశుద్ధమైన హృదయములోనే పరిశుద్ధాత్ముడు నివాసము చేస్తాడు.

కొందరు స్త్రీలు భర్తలను పాపము చేయడానికి ప్రేరేపిస్తారు. లంచము తీసుకురమ్మని అంటారు. లంచగొండితనము కూడ అపవిత్రతే. లంచగొండితనము నిన్ను అభివృద్ధిలోకి తీసుకురాదు.

**'మోసముచేసి తెచ్చుకున్న ఆహారము మనుష్యులకు బహు ఇంపుగా ఉండును. పిమ్మట వాని నోరు మంటితో నింపబడును.'**

- సామెతలు 20:17

ఇతరులను మోసగించి సంపాదించిన డబ్బు నీ ఇంట్లో ప్రవేశిస్తే అది నీకు శాపగ్రస్తమయిపోతుంది జాగ్రత్త! అపవిత్రత అంటే కేవలము జారత్వమనే కాదు. త్రాగడము, మితిమీరి తినడము, తిరుగుబోతుతనము, సోమరితనము, వదరుబోతుతనము, అతి నిద్ర ఇవన్ని కూడ నీ దేహమును చెరిపే అపవిత్రమైన కార్యములే. నీ దేహమును చెరిపేది ఏదైనా నీలో నుండి తొలగించుకోవాలి. ఈ రోజుల్లో యౌవనబిడ్డలు వైన్ షాపుల ముందు బారులు తీరి నిలబడుతున్నారు. త్రాగుడుకు మత్తుపదార్థములకు బానిసలైపోతున్నారు. అట్టి కుటుంబములలో ఏమి నెమ్మది ఉంటుంది? కొందరు మితిమీరి తిని వ్యాధిగ్రస్తులవుతున్నారు. తిండిమీద నియంత్రణ ఉండాలి. అనేకమంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యులేమంటున్నారంటే ఆహారపు అలవాట్లు మార్చుకొని చాలా మితముగా తినమంటున్నారు.

**'త్రాగుబోతులును తిండిపోతులును దరిద్రులగుదురు. నిద్రమత్తు చింపిగుడ్డలు ధరించుటకు కారణమగును.'**

- సామెతలు 23:21

ఇన్ని రోజులు తిని త్రాగి నీ యిష్టానుసారముగా జీవించావేమో గాని ఇప్పుడు నిన్ను నీవు సరిచేసుకోవాలి. ప్రొద్దుతిరుగుడు పువ్వు సూర్యుని తట్టు తిరిగినట్లు నీవు నీతి సూర్యుడైన యేసుక్రీస్తు తట్టు తిరగాలి.

**'క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీర విషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలము ఇకమీదట మనుజాశలను అనుసరించి నడుచుకొనక, దేవుని ఇష్టానుసారముగానే నడుచుకొనునట్లు పాపముతో జోలి యిక నేమియులేక యుండును. మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించినకాలమే చాలును.'**

- 1 పేతురు 4:1-3.

ఇంత వరకు నీవు చేసిన అపవిత్రమైన హేయకార్యములను విడిచిపెట్టాలి. యేసురక్తము ద్వారా కడుగబడి క్రొత్త జీవితము జీవించు. నీవు పశ్చాత్తాప హృదయముతో ప్రార్థిస్తే పరిశుద్ధాత్మ దేవుడు నీవు పరిశుద్ధముగా జీవించడానికి సహాయం చేస్తాడు.

**'మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ మీద శుద్ధజలము చల్లుదును, మీ విగ్రహముల వలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను.'**

- యెహెజ్కేలు 36:25-27

ప్రార్థన : ప్రభువా, అపవిత్రులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరని, దేహమును పాడుచేసేవారిని నీవు పాడుచేస్తావని నీ వాక్యము నుండి నేర్చుకున్నాము. కాబట్టి సమస్తమైన దుర్నీతి నుండి అపవిత్రమైన కార్యముల నుండి మాకు విడుదల దయచేయి. పవిత్రముగా పరిశుద్ధముగా జీవిస్తు నీ కట్టడలు అనుసరించి నడవడానికి సహాయము చేయుమని యేసు నామములో అడుగుతున్నాము తండ్రీ. ఆమేన్!

### హెబ్రోను హౌస్ ఆఫ్ వర్షిప్ ఆధ్వర్యంలో...

# ప్రవచన ప్రభురాకడ సభలు


బిషప్ ఎం.మోహనరావు


రెవ.డా.జాన్ సుధాకర్


రెవ.సంపత్ కుమార్ భాష్యం

**గొల్లలపాలెం, విశాఖపట్నం :** 'హెబ్రోను హౌస్ ఆఫ్ వర్షిప్' వారి ఆధ్వర్యంలో స్థానిక ఐపిసి చర్చ్ నందు మూడు రోజులు (సెప్టెంబర్ 18,19,20) 'ప్రవచన ప్రభురాకడ సభలు' జరిగాయి. ఈ సభలు ప్రతీయేటా నిర్వాహకులు రెవ.జాన్ సుధాకర్, శ్రీమతి మెర్సిజాన్ దంపతులు మరియు రెవ.రాయ్ తియోఫిలస్ లు జరుపుతుంటారు. వాక్యోపదేశకులుగా రెవ.సంపత్ కుమార్ భాష్యం (కాకినాడ), రెవ.ఎస్.మోజెస్ పాల్ (విజయవాడ) మరియు ముఖ్య అతిధిగా బిషప్ ఎం.మోహనరావు ('క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్ డైరెక్టర్' ఆహ్వానించబడ్డారు. ఈ సభలకు నాయకులు, పాస్టర్లు మరియు విశ్వాసులు పాల్గొన్నారు.



# దేవుడు నిన్ను దీవించును గాక!

క్రైస్తవుల్లో అనేకుల నోటనుండి వినపడే మాటే ఇది. ఈ మాట ఎంతో రమ్యమైనది, మనోహరమైనది. దేవుని యొద్దనుండి దీవెనలను పొందింపజేసేదే గాని దానికి వేళాపాళ లేకుండా ఎక్కడబడితే అక్కడ ఎప్పుడుబడితే అప్పుడు, ఎవరితోబడితే వారితో చెప్పేదికాదని గ్రహించాలి. అలా కాకుండా తెల్లారి లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకొనేవరకు ఇదే మాటను రోజంతా జపంచేస్తుంటారు కొందరు. ఇది చాలా బాధాకరం, ఒకింత ఆశ్చర్యం! దీవించును గాక! దీవించును గాక! అని అన్నంత మాత్రన దీవెనలు వచ్చేస్తాయా? దీవించుటకు కారణాలు ఉంటాయని కనీస ఆలోచన చేయకుండా పలుకుట ఎంతవరకు న్యాయం? అది ముమ్మాటికీ దేవునికి వ్యతిరేకం. లోకపరంగా ఏం మాట్లాడినా పర్వాలేదుగాని దేవుని విషయంలో మాట్లాడేటప్పుడు బైబిలే ప్రామాణికం. తద్వారా తగు జాగ్రత్తలు తీసుకోకపోతే కోరుండి దరిద్రాన్ని తలమీద వేసుకోవడమేనని అంటుంటారు బైబిల్లో పట్టున్నవారు. ఇది ముమ్మాటికీ నిజమే! ఎందుకంటే మన గురించి తప్పుగా ఎదుటివారు మాట్లాడితే ఊరుకోముగదా! అలాగే దేవుని విషయంలో తప్పుగా మాట్లాడితే ఆయనా ఊరుకోరన్నది గ్రహించాలి, తమ జీవితాలను దైవానుకూలంగా తక్షణం మార్చుకోవాలి. దేవుడు దీవించును అని పలికేముందు ఎందుకు దీవిస్తారో చెప్పాలి. అలా చేసినప్పుడే దీవిస్తారనీ తెలియజేయాలి. అంతేగాని ఎదుటివారిని సంతోషింపజేయాలి, వారిచ్చే వాటికోసం అమూల్యమైన దేవుని మాటలను వాడుట అంత శ్రేయస్కరం కాదని క్రైస్తవ పండితుల మాట. ఈ విషయాన్ని అందరూ ఆలోచించాలి.

*– ప్రేమతో బ్రదర్ వై.ఎల్. రవిరాజు*

Good News

A Hope to Become Medical Doctor

Admissions Open

**Join MBBS (MD) in Philippines**



- Medical Council of India, WHO Recognized Universities
- No Donation. Affordable Tuition Fee (Can be Paid Semester Vise Directly to University Account)
- Very Low Processing Fee
- English Medium & Multispeciality Hospital Attached
- Indian Food & Indian Climate
- Hostel Facility Available
- More Than 20,000 Indian Students Studying in Philippines

Contact for More Details & Spot Admission

**NEW HOPE EDUCATIONAL CONSULTANCY**

5-312, Deepthi Sri Nagar, Madinaguda, Hyderabad - 500 049

Mobile : +91-9866060731, 9963700488, 7680866877

Email : medicaleducation.abroad@gmail.com Web : www.nhec.in



CHRISTAVA NESTAM.COM

Search, associate and strengthen

కేవలం 500 రూ॥ లకే వెబ్‌సైట్

సెల్ : 7075000019



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.